
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
సోమవారం | 16 | మార్చి | 2026 ◆ పేజీలు : 10



## వ్యవసాయ యంత్రాల వినియోగం..
# రైతులకు శ్రమ తగ్గి ఉత్పత్తి పెరుగుతుంది..!

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది
- తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలి
- రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలి



- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా

2వ పే...




# జనాభా గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలు కీలకపాత్ర పోషిస్తాయి
- ప్రతి ఇంటిని సందర్శించి సరైన సమాచారం నమోదు చేయాలి
- 2027 జనాభా లెక్కలలో 'పేజ్ 1 హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెన్సస్'శిక్షణ తరగతులను ప్రారంభం
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** దేశ అభివృద్ధిలో ప్రత్యేక ప్రణాళికలు రచించడంలో ప్రభుత్వ పథకాలను రూపొందించడంలో జనాభా లెక్కలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని 2027 జనాభా లెక్కలు కార్యక్రమం సమర్ధ వంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.ఆదివారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2027 జనాభా లెక్కలలో భాగంగా 2026 మే 11వ తేదీ నుండి 2026 జూన్ 9వ తేదీ వరకు జరిగే 'పేజ్ 1 హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెన్సస్'నిర్వహణపై జిల్లా,మండల,మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర ప్రారంభించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలు అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు.ఖచ్చితమైన గణాంకాలు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించ డానికి తోడ్పడతాయన్నారు. జనాభా గణన ప్రాథమిక వనరు అని,హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ప్రక్రియలో ఇంటి నిర్మాణం,నివాస పరిస్థితులు,కుటుంబ వివరాలు,మౌళిక సదుపాయాలు వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.మొదటి దశలో నిర్వహించబడే

మిగతా 2 లో...



# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత


- మత సామరస్యానికి లౌకిక వాదానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రంజాన్ దావత్ ఏ ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మత సామరస్యానికి,లౌకిక వాదానికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,రంజాన్ ను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు,తోఫా పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర తో కలిసి మైనారిటీ సోదరుకు ఈద్ కా తోఫా కానుకలను అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ముస్లిం మత పెద్దలతో సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం

మిగతా 2 లో...

## వేధింపులతో...
# మహిళ ఆత్మహత్య?

- ◆ అవమాన పరిచిన సహచర డ్వాక్రా సంఘాల సభ్యులు



**ఖానాపురం, మార్చి 15 (ప్రజాజ్యోతి)** సహచర డ్వాక్రా సంఘం సభ్యులు చెల్లించాల్సిన అప్పుపై అవమానపరిచిన ఘటనలో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖానాపురం మండలం రాగం పేటలో చోటుచేసుకుంది. మృతురాలి భర్త కొంతం రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..

మిగతా 2 లో...

- ఎర్రగుంట చెరువులో జేసీబీలతో మట్టి తవ్వకం
- అనుమతులు ఎక్కడ?
- చెరువు మట్టి కమర్షియల్ అక్రమ ఇళ్ల నిర్మాణాల కు తరలింపు
- అధికారుల మౌనం ఎందుకు?
- పర్మిషన్ ఉందని చెప్పి ట్రాక్టర్లతో మట్టి తరలింపు
- చెరువుల పరిరక్షణ నిబంధనలు ఎక్కడ? మేడారం చెరువులో అక్రమ తవ్వకాలు
- రాముడి గుడి పేరుతో మట్టి వ్యాపారం జరుగుతోందా అనే అనుమానాలు



## రామాలయం పేరు చెప్పి....
# మట్టి దందా ...!

**ఏటూర్ నాగారం మార్చి 15 ప్రజాజ్యోతి :** ఏటూర్ నాగారం మండలంలోని మేడారం శివారు గ్రామ పరిధిలో ఎర్ర కుంట చెరువు లో అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. రామాలయం గుడి పనుల కోసం పర్మిషన్ తీసుకున్నామని చెబుతూ కొందరు వ్యక్తులు ఎర్రగుంట చెరువు వద్ద జేసీబీ యంత్రాలతో పెద్దఎత్తున మట్టి తవ్వుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు నుంచి తీసిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా ఏటూర్ నాగారం ప్రాంతంలోని

మిగతా 2 లో...

## రామాలయం పేరు చెప్పి మట్టి దందా

(మొదటి పేజీ తరువాయి...)

ఎన్నారై గృహాల వద్దకు తరలించి మట్టి పోస్తున్నట్లు సమాచారం. అయితే చెరువు నుంచి మట్టి తవ్వేందుకు అధికారిక అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంలో స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తుల సమాచారం ప్రకారం ఎర్రగుంట చెరువు వద్ద ఎలాంటి అధికార అనుమతులు లేకుండానే జేసీబీ యంత్రాలతో మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. చెరువుల నుంచి మట్టి తీయాలంటే సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికీ ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చెరువు మట్టి తవ్వకాల వెనుక ఎవరి అనుమతులు ఉన్నాయి? రామాలయం పేరుతో మట్టి తవ్వి ఇతర ప్రాంతాల్లో ఉపయోగిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని విచారించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఎర్రగుంట చెరువు వద్ద జేసీబీలతో మట్టి తవ్వకం**

రామాలయం పనుల పేరుతో మట్టి తరలింపు ఎన్నారై ఇండ్లు. కమర్షియల్ అక్రమ ఇల్ల నిర్మాణాల వద్ద మట్టి డంపింగ్ అధికారుల స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వేధింపులతో మహిళ ఆత్మహత్య?

(మొదటి పేజీ తరువాయి...)

రంగాపురం కు చెందిన కొంతం లక్ష్మి (30) గ్రామంలోని డ్వాక్రా మహిళ పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉంది. ఈ క్రమంలో స్త్రీ నిధి, బ్యాంకు లోన్ ద్వారా రూ. 1,75,000 అప్పు తీసుకుంది. ప్రతినెలా చెల్లించవలసిన లోను రూపాయలు ఇటీవల ఆర్థిక పరిస్థితి సరిగా లేక కట్టలేకపోయింది. ఈ క్రమంలో నర్సంపేటలో జీవనోపాధి కోసం పూల షాపులో పనిచేస్తున్న లక్ష్మి వద్దకు ఈనెల 11న డ్వాక్రా సంఘం మహిళలు వెళ్లారు. ప్రతినెల తిరిగి కట్టవలసిన డబ్బులపై గొడవ పెట్టారు. అవమానకరంగా తిట్టడంతో ఆవేదన చెందిన లక్ష్మి, ఈనెల 12న కలుపు నివారణకు వాడే గడ్డి మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. గత మూడు రోజులుగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి కూతురు, కుమారుడు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేక తిరిగి అప్పు చెల్లించలేని క్రమంలో, తన భార్యను అవమానకరంగా తిట్టి మరణానికి కారణమైన వారిపై చర్య తీసుకోవాలని భర్త రాజిరెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత





(మొదటి పేజీ తరువాయి...)

చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రజా ప్రభుత్వం మొదటి నుండి మత సామరస్యానికి,లౌకిక వాదానికి కట్టుబడి ఉందని, అన్ని కులాలను, మతాలను సమానంగా గౌరవిస్తూ, రాజ్యాంగం కల్పించిన లౌకిక స్ఫూర్తిని కాపాడుతుందనీ పేర్కొన్నారు. పాలకులు అనే వారు ప్రజలందరినీ సమానంగా చూడాలని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టాలే తప్ప విద్వేషాలు రెచ్చగొట్టకూడదని హితవు పలికారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలకు, మైనార్టీ సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,సంబంధిత అధికారులు,ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)


ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగు దొడ్ల లభ్యత,వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్,కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను,నగరంలోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి,గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొట్టమొదటిసారిగా జనాభా లెక్కల సేకరణ డిజిటల్



పద్ధతిలో జరిగే అవకాశం ఉన్నందున, శిక్షణలో అందిస్తున్న మార్గ దర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, గ్రామాలలో సమాచార సేకరణను పారదర్శకంగా నిర్వహించాలని ప్రక్రియను సిఎం ఎంఎస్ పోర్టల్ పర్యవేక్షిస్తుందని సూచించారు.2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఫేజ్-1 లో జరిగే హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఎటువంటి తప్పులకు తావివ్వ కూడదని,ఇళ్ల లెక్కింపు మ్యాపింగ్ చేస్తూ ప్రతి ఇంటికి నెంబర్ కేటాయించాలని, ఇళ్ల గుర్తింపులో స్పష్టత ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి సరైన సమాచారం నమోదు చేయడం ద్వారాప్రభుత్వానికి ఖచ్చితమైన గణాం కాలు అందుతాయని,వాటి ఆధారంగా అభివృద్ధి పథకాలు రూపొందించ బడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. సమాచార సేకరణలో భాగంగా హెచ్ ఎల్ వో మొబైల్ అప్లికేషన్ పై అధికారులకు సూపర్వైజర్ల కు ఎన్యుమరేటర్లకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నెట్వర్క్ లేని ప్రాంతాలలో ప్రత్యేక టెక్నికల్ బృందాలను ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ప్రకాష్ మాట్లాడుతూ.. జిల్లా లోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు.అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ జిల్లా ఎన్నికల అధికారి, ఆర్డీఓ వెంకటేష్, హైదరాబాద్ జనగణన శాఖ గణన అధికారులు హోబాలాల్, సరళ, డిఇఓ సిద్ధార్థ్ రెడ్డి,డిపిఓ వెంకయ్య,అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్రాల వినియోగం.. రైతులకు శ్రమ తగ్గి ఉత్పత్తి పెరుగుతుంది..!

**సంగెం,మార్చి15(ప్రజాజ్యోతి):** రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ యంత్రాలను సబ్సిడీ పై పంపిణీ చేస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో గీసుగొండ సంగెం మండలాల పరిధిలోని రైతు లబ్ధిదారులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతుల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులకు అవసరమైన యంత్రాలు,సాంకేతిక సహాయం అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.వ్యవసాయ యంత్రాల వినియోగం ద్వారా రైతులకు శ్రమ తగ్గి,ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా మాట్లాడుతూ..వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు యాంత్రికరణ పద్ధతులు పాటించాలని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని,రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు






## రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన పోలీసులు




**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జనగామ పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డీసీపీ రాజమహేందర్ నాయక్ పర్యవేక్షణలో సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ ఐ చెన్నకేశవులు బృందం పట్టణంలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, అక్కడ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కొండా లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వీరమల్ల ప్రకాష్ రావు

**వెంకటాపూర్ మర్చి 15 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో కొండ లక్ష్మమ్మ కుటుంబసభ్యులైన కొండ దేవేందర్,కొండ రవి,టింకు, శ్రీకర్ లను రాష్ట్ర మాజీ జల వనరుల అధ్యక్షుడు వీరమల్ల ప్రకాశరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట శ్రీనివాస్ రావు,కముటం మనోహర్, ప్రభాకర్,ప్రసాద్, కొండ నిరంజన్,అది,వెంక టేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎస్‌బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి





**హనుమకొండ మార్చి 15 (ప్రజా జ్యోతి)** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహా నగరంలోవిరాజిల్లుతున్న పరమపావన పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళీ దేవస్థానంను ఆదివారం ఉదయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కుటుంబ సమేతంగా సందర్శించి అమ్మవారినిదర్శించుకున్నారుఆలయానికి విచ్చేసిన చైర్మన్‌కు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, పాలడుగుల ఆంజనేయులు మంగళవాద్యాలు,వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర వ్వహించారు. పూజాన ంత ర ం ఆలయ మహామండపంలో ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ సీజీఎం, డీజీఎం, ఏజీఎంలు, బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.ఇదే సందర్భంలో మెయిన్ రోడ్డులో గల భద్రకాళీ అమ్మవారి ఆర్చ్ గేటుకు రంగులు వేయించేందుకు సుమారు రూ.1.20 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. దేవాలయ ధర్మకర్త మూగా శ్రీనివాస రావు తనయుడు మూగా శ్రీధర్ ముందుకు వచ్చి ఆదివారం పెయింటర్‌కు అడ్వాన్స్ చెల్లించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త తొనుపునూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.

## సేవాగుణంతోనే ఉపవాస దీక్షలు : రిటైర్డ్ డీఎస్పీ ఎస్ ఎం అలీ

- రంజాన్ తోఫా పంపిణీ



**ధర్మసాగర్, మార్చి15(ప్రజాజ్యోతి)** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పండగ సందర్భంగా మండలంలోని ముప్పారం గ్రామంలోని మైనార్టీ సోదరులకు సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్, రిటైర్డ్ డిఎస్పి ఎస్ ఎం అలీ ఆదివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ డిఎస్పి ఎస్ఎం అలీ మాట్లాడుతూ గ్రామంలోని పేద మైనార్టీ కుటుంబాలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలతో పేద ముస్లిం మైనారిటీలు నీతి, న్యాయం నిబద్ధత సేవాగుణంతో ముందుకు సాగుతారని వివరించారు. సందర్భంగా సర్పంచ్ గుంటిపల్లి రేణుక మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో గ్రామంలోని పేద మైనార్టీ వర్గాలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అందుకే మునుపెన్నడూ లేనివిధంగా రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో మైనార్టీల పాత్ర ఉండాలని వచ్చే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మైనార్టీలకు ఇందిరమ్మ ఇల్లు కూడా కేటాయిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, వార్డు సభ్యులు శ్వేత, కృష్ణవేణి ప్రణీత, నరేడ్ల రాజేష్, కందుకూరి విజయ్ చందర్, ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు కోతి సాంబరాజు గౌడ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, సలీం పాషా, ఎతరాజుల మల్లయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పరాభవ నామ ఉగాది పంచాంగం ఆవిష్కరణ

- బ్రాహ్మణ సేవా సమితి గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో



**హనుమకొండ మార్చి15(ప్రజా జ్యోతి)** బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపకులు గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయినవోలు వెంకట సత్య మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుదిమల్ల శ్రీనివాసాచార్యులు, లలిత గాయత్రి సేవా సహకార సంస్థ నాయకులు చకిలం సుధాకర్ రావు, పంచాంగ సిద్ధాంతకర్త వి. బాలకృష్ణ శర్మ, దశమహావిద్య ఉపాసకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పంచాంగ కర్తలు ప్రజల శ్రేయస్సు దృష్ట్యా మేలుకోరి మనోభీష్టాలు నెరవేరే విధంగా పంచాంగాలను రూపొందించాలని సూచించారు. పండుగల విషయంలో విభిన్న అభిప్రాయాలు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగలుగా సమ్మక్క సారలమ్మ జాతర, బతుకమ్మ పండుగ, దసరా వంటి ఉత్సవాలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు.అయినవోలు వెంకట సత్య మోహన్ మాట్లాడుతూ పంచాంగ సిద్ధాంతులు ఒక వేదికపై సమావేశమై కాలానుగుణంగా ముహూర్తాలు, పండుగల తేదీల విషయంలో ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అవగాహన లోపంతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న సిద్ధాంతులు, పంచాంగ కర్తలు గ్రామాల్లో ఉన్న పురోహితులతో సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులు, చాత్తాద శ్రీవైష్ణవులు, పద్మ పురోహితులు తదితర వర్గాలు కూడా పంచాంగాలను ముద్రిస్తున్నారని, వారి అభిప్రాయాలను కూడా గౌరవిస్తూ రాష్ట్ర సిద్ధాంతులు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హిందువుల పండుగల విషయంలో అభిప్రాయ భేదాలు లేకుండా పంచాంగాలు రూపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు, పండితులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ వర్కర్లకు ఘన సన్మానం పి పి ఈ కిట్లు పంపిణీ



**ఎల్కతుర్తి మార్చ్ 15 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామానికి సేవలందిస్తున్న ఎంపీడబ్ల్యూ (మల్టీ పర్పస్ వర్కర్స్) లను ఘనంగా సన్మానించారు. పి పి ఈ కిట్లు పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్య కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ల సేవలను గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యం పరిశుభ్రత కోసం ఎంపీడబ్ల్యూలు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చేయడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని కొనియాడారు. అనంతరం ఉప సర్పంచ్ అనిల్ కుమార్, వార్డు సభ్యులు కలిసి మల్టీ పర్పస్ వర్కర్లకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు తమ సేవలను మరింత నిబద్ధతతో కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్టీ పర్పస్ వర్కర్లను అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## హోటల్ల పై అధికారుల తనిఖీలు

- ఎనిమిది సిలిండర్లు స్వాధీనం



**పరకాల, మార్చి 15, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లైస్ శాఖల అధికారులు సంయుక్తంగా పరకాల పట్టణంలోని హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిజ్య వినియోగానికి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. మొత్తం ఎనిమిది సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న సిలిండర్లను ఆర్. ఆర్. ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ, పరకాలకు సురక్షిత భద్రత కోసం తరలించినట్లు అధికారులు తెలిపారు. హోటళ్లలో డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం నిబంధనలకు విరుద్ధమని, ఇలాంటి చర్యలు కొనసాగిస్తామని అధికారులు హెచ్చరించారు.

## ఘనంగా ఫాదర్ కొలంబో 100వ జయంతి వేడుకలు

- గ్రామీణ ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**ధర్మసాగర్, మార్చి15(ప్రజాజ్యోతి)** ప్రముఖ సేవామూర్తి ఫాదర్ కొలంబో 100వ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫాదర్ కొలంబో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ మెత్రాసనా పాలనాధికారి ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఫాదర్ కొలంబో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ముఖ్యంగా పేద ప్రజలకు విద్యా, వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేశారని అన్నారు. ఆయన సేవా భావం సమాజానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఫాదర్ కొలంబో మానవతా దృక్పథంతో సమాజ సేవలో ముందుండి పనిచేశారని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య కేంద్రం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కొలంబో మెడికల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఫాదర్ తరుణ్ రెడ్డి, మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి, విచారణ గురువులు ఫాదర్ సుధాకర్, వంగలపల్లి సర్పంచ్ భూక్యా మేనక, కరుణాపురం సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్, పెద్దపెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, ధర్మాపురం సర్పంచ్ బొమ్మినేని రమాదేవి,నష్కల్ సర్పంచ్ రాజు యాదవ్,ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు మరియు విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహ ఆవిష్కరణ పనులను పూర్తి చేయాలి

- ఎమ్మెల్యేకు ఆరె సంక్షేమ సంఘం నాయకుల వినతి



**పరకాల, మార్చి 15, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 6 & 7 వార్డులలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆరె సంక్షేమ సంఘం నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే నివాసంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ పరకాల మండల కమిటీ నాయకులు మండల కమిటీ అధ్యక్షులు ఎడ్డె రమేష్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. నాయకుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి పరకాల మున్సిపాలిటీ చైర్మన్ సునీల్ కి ఫోన్ ద్వారా సూచనలు ఇస్తూ విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ సునీల్ కూడా సానుకూలంగా స్పందిస్తూ మిగిలిన పనులపై చర్చించేందుకు రేపు ఆరె సంఘం నాయకులకు సమయం కేటాయించారు. అలాగే మల్లక్కపేట సమీపంలో ఉన్న ఆరె కుల సంఘం స్థలంలో ఆత్మగౌరవ భవనం నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) కేంద్రం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేని అభ్యర్థించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర సలహాదారు మారుజోడు నరసింహరావు, జిల్లా సలహాదారు పేర్వాల లింగమూర్తి, జిల్లా నాయకులు నాగుర్ల రాజేశ్వర్ రావు, వాడికారి శివాజీ, లోనే దీపక్ జీ, కొల్లూరి రవీందర్ రావు, అడగాని శివాజీ, లడె శ్రీనివాస్, లడె శ్రీకాంత్, ఎడ్డె రాజేందర్, మారుజోడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం

- రోహిర్ సర్పంచ్ కావిరి అర్జున్





**ఏటూరునాగారం మార్చి 15 ప్రజా జ్యోతి** గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని రోహిర్ సర్పంచ్ కావిరి అర్జున్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏటూర్ నాగారం మండలంలోని రోహిరా గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ గ్రామాలు, పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే నిజమైన సేవకులు పారిశుధ్య కార్మికులేనని కొనియాడారు. సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికుల సేవలు మరింత కీలకమని అన్నారు. సమాజం వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ కావిరి అర్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు . స్థానికులు. గ్రామ సిబంది కారోబార్ గజ్జల శంకర్ ఆకుదారి రమేష్ దొంగిరి రాంబాబు మంతెన గట్టయ్య సిక్కల వరలక్ష్మి ఐయొక్కు కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండగొర్ల తిరుపతి గజ్జల అంకుల్ మాజీ వార్డు సభ్యులు కొండగొర్ల నరసింములు ఆశవర్కర్లు రాజాలక్ష్మి. రమాదేవి .గ్రామస్తులు సోదరి సుధాకర్. మూలకాల సాంబయ్య .మోతే బాబు. గాదవేణి రంజిత్. కొయ్యల శేఖర్ .తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ మహా గర్జన

- కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మంత్రి సీతక్క

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 15, (ప్రజా జ్యోతి):** హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో తెలంగాణ హమాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హమాలీ మహా గర్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొని ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ జంక్షన్ నుంచి హమాలీలు భారీ ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగి హయగ్రీవాచారి మైదానానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. హమాలీల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హమాలీల సంక్షేమం కోసం సీడీఎఫ్ నిధుల ద్వారా రూ.20 లక్షలు విడుదల చేస్తానని ప్రకటించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ హనుమకొండ కేంద్రంలో హమాలీలకు భూమి కేటాయించడంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేసిన కృషిని అభినందించారు. హమాలీలు చెమటోడ్చి కష్టపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ వంటి అంశాలపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాల్లో హమాలీ సంఘాలకు భూమి కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో రచయిత మిట్టపల్లి సురేందర్, గాయకులు చుక్క రామ్ నర్సయ్య, హమాలీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## కౌన్సిల్ సమావేశం ప్రోటోకాల్ ప్రకారం జరిగింది

- వైస్ చైర్‌పర్సన్ ఏకు దివ్య



**పరకాల, మార్చి 15, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తనకు అవమానం జరిగిందన్న సోషల్ మీడియా ప్రచారాన్ని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఏకు దివ్య విద్యాసాగర్ ఖండించారు. శనివారం ఆమె మాట్లాడుతూ తాను ఒక దళిత మహిళగా, ఉన్నత విద్యావంతురాలిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్, పాలకవర్గ సభ్యుల సహకారం మరియు ప్రజల ఆశీర్వాదంతో వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ నెల 13న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం పూర్తిగా ప్రోటోకాల్ ప్రకారం జరిగిందని, తనకు ఎలాంటి అవమానం జరగలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలను ఇక్కడితో ముగించాలని కోరారు. ప్రజలకు సేవ చేయడమే తన రాజకీయ ప్రవేశం లక్ష్యమని, అందుకు ప్రజల సహకారం కావాలని దివ్య విజ్ఞప్తి చేశారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం, పీవీవీ కిట్ల పంపిణీ



**పర్వతగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో 99వ ప్రజాప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేసి పీవీవీ కిట్లను పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధికి గ్రామ పంచాయతీ సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొమ్మటి రాజు, చిరుత విజయ్, ఆశా వర్కర్లు పసుల రజిత, చిరుత శ్రీలత పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఐదు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- ఆపదలో అండగా నిలిచిన ప్రజా ప్రతినిధికి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు



**పర్వతగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ బాజీ తండాకు చెందిన మలోత్ పరమేష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పరమేష్ చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో వైద్యం పొందేందుకు అవసరమైన రూ.5,00,000/- (ఐదు లక్షలు) విలువైన ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) కాపీని ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ బాజీ తండాకు చెందిన మలోత్ పరమేష్ కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. కుటుంబ పరిస్థితులు ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో వైద్య చికిత్స కొనసాగించడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి బాధితుడికి ప్రభుత్వం ద్వారా అందే వైద్య సహాయం పొందేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రూ.5 లక్షల విలువైన ఎల్‌ఓసీ కాపీని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదలు, నిరుపేదలు వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తోందన్నారు. తమ నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య సంబంధిత సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం లభించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి తక్షణమే స్పందించి సహాయం అందించిన ఎమ్మెల్యే నాగరాజు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీపై మౌనం.... ఆరోగ్య శాఖ నిర్లక్ష్యమా..?

- హెచ్ఐవీ అవగాహనకు తాళం.... పర్వతగిరి పీహెచ్‌సీ మౌనం..!
- ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఉన్నా గ్రామాల్లో కనిపించని అవగాహన కార్యక్రమాలు
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ప్రశ్నలు






**పర్వతగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి)** ప్రాణాంతక వ్యాధిగా గుర్తింపు పొందిన హెచ్ఐవీపై ప్రజలకు అవగాహన కల్పించడం ఆరోగ్య శాఖ ప్రధాన బాధ్యత. అయితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు పూర్తిగా కనుమరుగైనట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామాల్లో హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, పరీక్షల అవసరం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆరోగ్య సిబ్బంది ఈ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తరచూ హెచ్ఐవీ నియంత్రణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తున్నప్పటికీ, పర్వతగిరి మండలంలో మాత్రం అలాంటి కార్యక్రమాలు ఎక్కడా కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గ్రామ సభలు, పాఠశాలలు, యువజన సంఘాలు వంటి వేదికలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆరోగ్య శాఖపై ఉంది. కానీ ఇప్పటివరకు అలాంటి కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు కనిపించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా హెచ్ఐవీ నియంత్రణ కోసం (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. రాష్ట్ర స్థాయిలో (తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) ద్వారా కూడా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు ఉంటాయి. అయినప్పటికీ పర్వతగిరి మండలంలో మాత్రం ఈ కార్యక్రమాలు కనిపించకపోవడం ఆరోగ్య శాఖ పనితీరుపై అనుమానాలకు తావిస్తోంది. హెచ్ఐవీ వంటి ప్రాణాంతక వ్యాధిపై సరైన అవగాహన లేకపోతే సమాజంలో ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పర్వతగిరి పీహెచ్‌సీ అధికారులు ఇప్పటికైనా స్పందించి మండల వ్యాప్తంగా హెచ్ఐవీ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఈ విషయంలో జరిగిన నిర్ల క్ష్యంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బహుళ ప్రయోజన కార్మికుల సేవలు అభినందనీయం

- మండల ప్రత్యేక అధికారి వై. శ్రీకాంత్ రెడ్డి

**రాయపర్తి, మార్చి 15 ప్రజా జ్యోతి:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో బహుళ ప్రయోజన కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని, వారి సేవలు ఎంతో అభినందనీయమని రాయపర్తి మండల ప్రత్యేక అధికారి వై. శ్రీకాంత్ రెడ్డి కొనియాడారు. ఆదివారం మైలారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో '99 రోజుల కార్యాచరణ ప్రణాళిక'లో భాగంగా కార్మికులకు ప్రశంసా పత్రాలు మరియు పీపీఈ (PPE) కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిర్ర వేణు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణాలకు తెగించి గ్రామాల అభివృద్ధి కోసం, పారిశుధ్యం కోసం శ్రమిస్తున్న కార్మికుల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అందులో భాగంగానే వారికి రక్షణ కవచాలుగా నిలిచే పీపీఈ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ పంచాయితీ కార్యదర్శి పెంచాల విజేందర్ గ్రామ ఉపసర్పంచ్ లేతకుల రత్నాకర్ రెడ్డి గారు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గూడెల్లి ఉప్పలయ్య పడాల సమ్మయ్య చిర్ర సాయమ్మ బోనాసి సారయ్య గాడి పెల్లి బాబు ఓరుగంటి సోమయ్య కొమ్ము రాజేందర్ ఉల్లెంగల మహేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎంపికైన ఎర్రబెల్లి స్వర్ణ

- ప్రమాణస్వీకారం సందర్భంగా తరలిన మహిళ నాయకులు
- జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



**రాయపర్తి మార్చి 15 ప్రజా జ్యోతి** రాయపర్తి మండలం,కోలన్ పల్లి గ్రామంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టనున్న ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకార మహోత్సవానికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డిల ఆదేశం మేరకు గాంధీభవన్ కు మండలానికి చెందిన వివిధ గ్రామాల మహిళలు బయలుదేరగా,జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈకార్యక్రమంలో.. రాయపర్తి మండల సీనియర్ నాయకులు టిఎం. కృష్ణమాచార్యులు,మండల మహిళా నాయకురాలు కాంచన పెల్లి వనజా రాణి,కౌడగాని ఉమా, మండల పార్టీ నాయకుడు పాల్వంచ కోటేశ్వరరావు,కొలన్ పల్లి గ్రామ సర్పంచ్ వంగాళా ఎల్లమ్మ,కోలన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ మునిగాల శ్రీధర్, నాయకులు జక్కుల సారంగం,గజ్జి వెంకన్న,కుమార్ అంజయ్య,బెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బహుళ ప్రయోజన కార్మికుల సేవలు అభినందనీయం

- మండల ప్రత్యేక అధికారి వై. శ్రీకాంత్ రెడ్డి
- గ్రామ పంచాయితీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి
- సన్నూరు గ్రామ సర్పంచ్ రజిత రాంబాబు

**రాయపర్తి మార్చి 15 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సన్నూర్ గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదివారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది, కార్యక్రమంలో గ్రామపంచాయతీ కరోబార్ బానోతు లక్ష్మణ్, వాటర్ మ్యాన్ చిన్నపాక ఎల్లయ్య స్వీపర్ రమ దడిగల, మరియు డ్రైవర్ రంజిత్ గరులకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సన్నూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి రజిత రాంబాబు గారు, ఉప సర్పంచ్ చీకటి కరుణాకర్ గారు వార్డు సభ్యులు మనీషా మల్లయ్య నాగరాజు శ్రీకాంత్ రేణుక మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ గారు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది..



## యువ డాక్టర్ అనుమానస్పద మృతి



**నర్సంపేట మర్చి 15 (ప్రజాజ్యోతి)** నర్సంపేట పట్టణంలో ప్రముఖ వైద్యుడు మృతి స్థానికంగా విషాదం నింపింది. నర్సంపేట పట్టణంలోని శశి మల్టీస్పెషల్టి హాస్పిటల్ నిర్వహిస్తున్న ఆయన ఆదివారం అనుమానస్పద స్థితిలో మరణించారు. అకస్మాత్తుగా వచ్చిన గుండెపోటే కారణం కావచ్చు అని తోటి వైద్యులు అభిప్రాయపడుతున్నారు. యువ వైద్యుని అకాల మృతి తోటి వైద్యులు సిబ్బంది స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ నాయకులు



**రాయపర్తి మార్చి 15 ప్రజాజ్యోతి** రాయపర్తి మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలోబీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావత్ పులిసింగ్ కూతురు మౌనిక – సురేష్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆదివారం పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాయపర్తి మండల మాజీ మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ నాయకులుపాల్గొన్నారు.

## కొండూరు మత్స్య పారిశ్రామిక సంఘునికి వర్నిచర్ పంపిణీ

- ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 15 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఆదివారం ఇటీవల ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పర్యటన లో మత్స్య సహకార సంఘము వారి విన్నపం మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మత్స్య సహకార సంఘము వారికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 చైర్ లు, ఒక టేబుల్ లను పంపిణి చేసి, ఇటీవల నూతనంగా ఎన్నికయిన కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు లను శాలువతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, పెరటి యాదవ రెడ్డి, చందు లక్ష్మన్ స్థానిక నాయకులు అయిన దేశబోయిన ఉపేందర్, పుల్ల ఎల్లగౌడ్, పూస కుమార్, శాస్త్రబోయిన యాకయ్య, సంఘము సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్లకు శంకుస్థాపన



**వెంకటాపురం మార్చి 15 (ప్రజాజ్యోతి ):**ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఏజెన్సీ మారుమూల గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్లకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు.బెస్తగూడెంలో సర్పంచ్ మడే భీమేశ్వరి,ఉప్పేడు వీరాపురంలో సర్పంచ్ జజ్జరి మానస ఆదివారం కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ..ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు తెలుపుతూ నిరుపేదలు లబ్ధిపొందే విధంగా చూస్తామని అన్నారు.గ్రామపంచాయతీలకు మంజూరు చేసిన నిధులను వార్డుసభ్యులు,అధికారులు,పార్టీ నాయకులు,ప్రజల సహకారంతో పంచాయితీల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.బెస్తగూడెంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,జిల్లా నాయకులు మన్యం సునీల్,యువ నాయకులు బాలసాని అశ్వపతి,వార్డు సభ్యురాలు వంకాయల సమ్మక్క,కాంట్రాక్టర్ బాలసాని మధుసూదన్,నాయకులు మంచిర్ల బిక్షపతి,వంకాయల వెంకటేశ్వర్లు,కొడారి సత్యం,యాసం శ్రీను,రామెల్ల సతీష్,బట్ట జగదీష్,తాండ్ర పోతురాజు.ఉప్పేడు వీరాపురంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు,యువ నాయకులు బాలసాని వేణు,వార్డు సభ్యురాలు వేల్పుల తిరుపతమ్మ,నాయకులు కొండ గొర్ల విజయ్,గాందెర్ల నాగేశ్వరరావు,గుండమల్ల కిరణ్,మల్లేష్,సాగర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులి సోమయ్యకు అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

- 10 వేల రూపాయల ఆర్థిక సహాయం
- చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 15 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి సోమయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడి, కాలుకు చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు వారిని పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి ఐత రామ్ చందర్, పెరటి యాదవ రెడ్డి, చందు లక్ష్మన్ స్థానిక నాయకులు అయిన దేశబోయిన ఉపేందర్, పుల్ల ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న పర్వతగిరి పీహెచ్‌సీలో ప్రత్యేక వైద్య శిబిరం



**పర్వతగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 17న (మంగళవారం) పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా. వి. ఉదయ్ రాజ్ మరియు డా. జే. మౌనిక మాట్లాడుతూ శిబిరంలో పిల్లల వైద్యులు, స్త్రీరోగ నిపుణులు, ఆర్థోపెడిక్ వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, కంటి మరియు దంత వైద్య నిపుణులు పాల్గొని రోగులను పరీక్షించి తగిన చికిత్సలు అందించనున్నారు. మండల ప్రజలు తమకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ఏదైనా గుర్తింపు కార్డు వెంట తీసుకుని శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు సూచించారు.

# బెల్ట్ షాపులకు డోర్ డెలివరీ

- బ్రాందీ షాపుల కొత్త దందా

**ఏటూర్ నాగారం మార్చి 15 ప్రజా జ్యోతి**

ఏజెన్సీ ప్రాంతాల్లో నిబంధనలు తుంగలో తొక్కుతున్న బ్రాందీ షాపుల నిర్వాహకులు వారి ఇష్టానూ సారంగా విచ్చలవిడిగా మండలం పరిధి తో పాటు పక్క మండలం మంగపేట మండలంలోని ఆయా గ్రామాల్లో బ్రాందీ షాప్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా కొత్త రకం అక్రమ దందాకు తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం విక్రయాలు కేవలం లైసెన్స్ ఉన్న షాపుల వద్ద మాత్రమే జరగాలి అనే నిబంధన ఉన్నప్పటికీ, కొంతమంది నిర్వాహకులు ఇతర గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం.




### ముందస్తుగా ఆర్డర్లు తీసుకుంటున్న సిబ్బంది

స్థానికుల కథనం ప్రకారం, బ్రాందీ షాప్ సిబ్బంది నేరుగా ఏటూర్ నాగా రం తో పాటు.పక్క మంగపేట మండలం లోని గ్రామాలకు వెళ్లి బెల్ట్ షాపుల నిర్వాహకుల వద్ద ముందస్తుగా మ ద్యం ఆర్డర్లు తీసుకుంటున్నారు. ఎంత మద్యం కావాలో నమోదు చేసి తరువాత సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### వాహనాల ద్వారా డోర్ డెలివరీ

ముందుగా తీసుకున్న ఆర్డర్ల మేరకు వాహనాల ద్వారా మద్యం తీసుకెళ్లి బెల్ట్ షాపులకు డోర్ డెలివరీ చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.దీంతో గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### యువతపై దుష్ప్రభావం

గ్రామాల్లో బెల్ట్ షాపులు పెరుగుతుండటంతో యువత మద్యానికి బానిసలవుతున్నారని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకపోవడం వల్ల గ్రామాల్లో సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని అంటున్నారు.

### చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి మంగపేట మండలంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై, అలాగే డోర్ డెలివరీ చేస్తున్న బ్రాందీ షాప్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ భూములు, గ్రీన్ ల్యాండ్ స్థలాలు కాపాడాలి

- పదవ వార్డ్ కౌన్సిలర్ హనుమకొండ శ్రీధర్

**నర్సంపేట మార్చి 15 (ప్రజా జ్యోతి)**నర్సంపేట పేదలు గుడిసెలు వేసుకుంటే కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు.పలుకుపడిన ( పెద్దలు) ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే చూసి చూడనట్టు వదిలేస్తున్న అధికారులు.ముడుపులు ఇచ్చి ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకోండి కబ్జా దారులకు రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారుల సలహాలు.పీఓటి చట్టాన్ని విస్మరిస్తు అవినీతికి పాల్పడుతున్న అధికారులు.గ్రీన్ ల్యాండ్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆధారాలతో సహ జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తాం.సిపిఎం పట్టణ కార్యదర్శి,10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలు, గ్రీన్ ల్యాండ్ స్థలాలు కబ్జా అవుతుంటే ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు, సిపిఎం పట్టణ కమిటీ సమావేశం, పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నరని అన్నారు, ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే అనేక సంవత్సరాల నుండి కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితులు కూడా లేవు దోమలు, పాములు, మంచినీటి సౌకర్యాలు, కరెంట్ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటు జీవనం సాగిస్తున్నారని అన్నారు, అదే పెద్దలు పలుకుపడిన , డబ్బున్న వ్యక్తులు ప్రభుత్వ భూమిలో అంతస్తులమీద అంతస్తులు కడుతుంటే, వారి దగ్గర ముడుపులు తీసుకొని అనుమతులు లేవని చెప్తూనే వారి అక్రమ నిర్మాణాలకు లోపాయికారంగా సహకారం చేస్తున్నారని అన్నారు, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అధికారులకు ముడుపులు ఇచ్చి ప్రభుత్వ భూమిలో అంతస్తులమీద అంతస్తులు కట్టుకోవచ్చు అని మీకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా మేము చూసుకుంటాం అని కబ్జా దారులకు అధికారులు బరోసా ఇస్తున్నారని అన్నారు, గ్రీన్ ల్యాండ్ స్థలాలను కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసుకొని కొనుగోలు అమ్మకాలకు పాల్పడుతున్నారని వారి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి పిర్యాదు చేసి గ్రీన్ ల్యాండ్ స్థలాలు కాపాడతామని అన్నారు, పట్టణం లో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పై జిల్లా కలెక్టర్ తో పాటు సీసీల్ లో పిర్యాదు చేస్తామని హెచ్చరించారు, ప్రభుత్వ భూములు గ్రీన్ ల్యాండ్ స్థలాలు కబ్జా కాకుండా సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బెంబేలి మలహల్ రావు, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఇప్ప సతీశ్, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న తదితరులు పాల్గొన్నారు



## గురువుకు నివాళి... కుటుంబానికి విద్యార్థుల ఆర్థిక సహాయం



**వరంగల్ సిటీ, మార్చి 15(ప్రజాజ్యోతి):**తమకు బాల్యంలో విద్యా బుద్ధులు నేర్పిన గురువు మరణం పట్ల ఆయన పూర్వ విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువును స్మరించుకుంటూ ఆయన కుటుంబానికి అండగా నిలిచే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గురువు కుటుంబానికి పూర్వ విద్యార్థులు కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే నగరంలోని రంగశాయిపేటకు చెందిన అలువాల వెంకట్ స్థానిక శారద హై స్కూల్ లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఈ వార్త తెలుసుకున్న 2009 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆయన సేవలను స్మరించుకుంటూ, గురువు తమ జీవితాల్లో చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురువు కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. సేకరించిన నగదును ఆదివారం గురువు కుటుంబ సభ్యులకు అందజేసి తమ సానుభూతి తెలియజేశారు. గురువు చూపిన మార్గాన్ని ఎప్పటికీ మరువబోమని, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**వరంగల్ సిటీ, మార్చి 15(ప్రజాజ్యోతి):** సనాతన హిందూ సేవా సమితి 166వ సేవా కార్యక్రమంలో భాగంగా వరంగల్ లోని వేణురావు కాలనీ కి చెందిన సానం రాజనారాయణ కు సహాయం అందజేశారు. లివర్ చెడిపోయి పక్షావాతం మరియి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్య ఖర్చులు, కుటుంబ పోషణ, పిల్లల చదువు భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రాజ నారాయణ కుటుంబానికి ఆదివారం రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు,గంగిడి ధర్మా రెడ్డి, బడుగు రాము, వల్లాల రాకేష్,దిడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందు...పాల్గొన్న కలెక్టర్ సత్యశారదా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

- అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలి
- ముస్లిం సోదరులకు పవిత్ర మాసం రంజాన్



**సంగెం,మార్చి15(ప్రజాజ్యోతి):** మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రంలోని మసీదులో ముస్లింలకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా మాట్లాడుతూ..ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు.అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ముస్లిం మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ పండుగ ప్రేమ, శాంతి, సేవా భావానికి ప్రతీక

- బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, మార్చి 15(ప్రజాజ్యోతి):** నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని చేపట్టిన దుస్తుల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 1500 మంది ముస్లింలకు చీరలు మరియు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండాలని, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్ స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత ముగ్దూంపురం గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

- గ్రామాభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడిన సర్పంచ్



**చెన్నారావుపేట మార్చి 15 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా, పాత ముగ్దూంపురం గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదివారం ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ ననుమాస కర్ణాకర్ మరియు ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామాభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు. రాబోయే రోజుల్లో అందరి సహకారంతో పాత ముగ్దూంపురాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సిబ్బంది చూపుతున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్టూరి లక్ష్మణ చారి, జన్ను రమేష్, మదాసి అనిత రమేష్, పఠాన్ హసీనా యాకుబ్ పాల్గొన్నారు. అలాగే గ్రామ కారోబార్ కలవచర్ల సాంబయ్య, నాంపెల్లి కుమార్, నాంపెల్లి ఐలుమల్లు, మేకల రాజు, వానసేవక్ మదాసి సువర్ణ, మిషన్ భగీరథ ఆపరేటర్ గంగిడి మధసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవదంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**చెన్నారావుపేట మార్చి 15 (ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీను గౌడ్ – సులోచన దంపతుల కుమారుడు కార్తిక్ గౌడ్ – సాయి రచనల వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను పూలమాలలతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కంది కృష్ణ చైతన్య రెడ్డి, కౌన్సిలర్ స్వరూప ఓదెలు, యువజన కాంగ్రెస్ నాయకులు బండి హరీష్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, పాల్గొన్నారు.



## పగిడిద్దరాజు మహాజాతర తేదీలు ఖరారు

- జూన్ 9 నుండి ఉత్సవాలు ప్రారంభం

**వెంకటాపురం మార్చి 15 (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర గ్రామంలో వేంచేసి ఉన్న ఆదివాసీల కులదైవం శ్రీ పగిడిద్దరాజు జాతర జరుపుటకు కమిటీ సభ్యులు దేవాలయం ఆవరణలో ఆదివారం అత్యంత కీలకమైన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు చర్చించి శ్రీ పగిడిద్దరాజు మహా జాతర తేదీలను,కార్యక్రమల వివరాలను అధికారికంగా ఖరారు చేశారు.జాతర కార్యక్రమాల వివరాలుజూన్ 9 మంగళవారం ఉదయం 10 గంటల నుండి మండమేలుగు కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.జూన్ 10 సాయంత్రం 4 గంటలకు శ్రీ పగిడిద్దరాజు,శ్రీ పిడగరాజు,శ్రీ ధర్మరాజు పుట్టి దేవతలను కాముల చెరువు గుట్టల గుహ(బెడం)నుండి తీసుకురావడం జరుగుతుందని,సాయంత్రం 5 గంటలకు భక్తిశ్రద్ధలతో ఎదుర్కోలు ఉత్సవం ఉంటుందని అన్నారు.జూన్ 11గురువారం సాయంత్రం 4 గంటలకు సూరవీడు సమీపంలోని గోదావరి నదిలో గంగ స్నానాలు ఆచరించి రాత్రి 3 గంటలకు గుడి మెలుగుట,తెల్లవారుజామున 4 గంటలకు దేవతలకు ధూప దీప నైవేద్యాలు,హారాల సమర్పణ ఉంటుందని పేర్కొన్నారు.జూన్ 12 శుక్రవారం ఉదయం 8 గంటల నుండి భక్తులు తమ మొక్కుబడులు,ముడుపులను దేవతలకు సమర్పించుకోవచ్చని అన్నారు.సాయంత్రం 5 గంటలకు పుట్టి దేవతలను తిరిగి కాముల చెరువు గుట్ట గుహ(బెడం)కు చేర్చడంతో జాతర ముగుస్తుందని తెలియజేశారు.నాలుగు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగే మహాజాతకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పగిడిద్దరాజు కమిటీ సభ్యులు, నల్గొ గట్టు వంశస్తులు,మూడవ గట్టు వంశస్తులు,తలపతి పర్శిక తిరుపతి రావు,ఎదిర గ్రామ సర్పంచ్ పర్శిక శ్రీలత,పర్శిక సూర్యరావు,కారం వెంకటేశ్వర రావు,పర్సక నాగేశ్వరరావు,పర్శిక కనకయ్య,రేసు ఆదినారాయణ,కల్లూరి ప్రసాద్,కల్లూరి జయబాబు,కల్లూరి బొర్రయ్య,కల్లూరి వెంకటేశ్వరరావు,రేసు విజయ్,పోలిబోయిన గోపితో పాటు ఛత్తీస్‌గఢ్,మహారాష్ట్ర ప్రాంతాల నుండి వచ్చిన ముఖ్య ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.



## కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో దివ్యాంగుల వివాహం




**వరంగల్ సిటీ, మార్చి 15(ప్రజాజ్యోతి ):** నవతెలంగాణ వికలాంగుల ఫోరం జిల్లా కోశాధికారి దీకొండ సాయిరామ్ మరియు జ్యోతిల వివాహం గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం ఘనంగా జరిగింది. వధూవరులిద్దరూ దివ్యాంగులే. నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వివాహానికి విచ్చేసిన 100 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర మరియు జిల్లా దివ్యాంగ నాయకులు మాట్లాడుతూ ఈ నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజులలో దివ్యాంగులను వివాహం చేసుకోవడానికి సాధారణ వ్యక్తులు ముందుకు రాకపోవడం వల్ల చాలామంది దివ్యాంగులకు వివాహాలు కావడం లేదు. కావున చివరకు దివ్యాంగులే దివ్యాంగులను వివాహాలు చేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. కావున దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకోవడానికి మంచి మనసుతో ముందుకు రావాలని సమాజంలో దివ్యాంగులను కూడా సమానంగా చూడాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి నవతెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర సలహాదారులు చదలవాడ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్, మండల వేణుగోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారి మహేందర్, రాష్ట్ర సహాయ కోశాధికారి బైల గోపి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కార్యదర్శులు చెన్నూరి మహేష్, పోరండ్ల సంపత్, చిమ్మని ప్రసాద్, కనుకుంట్ల శ్రీకాంత్, బొల్లోజు మురళి, అసాద్, మరియు హాస్టల్ దివ్యాంగ మహిళలు మరియు ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..!

- ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**సంగెం,మార్చి15(ప్రజాజ్యోతి):** పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మండలంలోని పలు గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి,కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పంచాయతీ మున్సిపల్ సిబ్బందికి వైద్య స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహణ



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందికి వైద్య స్క్రీనింగ్ శిబిరాలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కె. డాక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. జిల్లాలోని అన్ని పీహెచ్ సీలు , సబ్ సెంటర్లలో ఈ శిబిరాలు నిర్వహించబడినవని. మొత్తం 278 పంచాయతీలు, 2 మున్సిపాలిటీలకు చెందిన సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. జిల్లాలోని 104 సబ్ సెంటర్లు, 16 పీహెచ్సీ లలో స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించబడిందని, ఈ శిబిరాలలో మొత్తం 1986 మంది సిబ్బందికి హైపర్‌టెన్షన్, డయాబెటిస్ రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష, క్యాన్సర్ స్క్రీనింగ్ మౌఖిక స్తన క్యాన్సర్, హీమోగ్లోబిన్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు, తదుపరి పరీక్షల కోసం 803 రక్త నమూనాలు, 547 కఫ నమూనాలు సేకరించబడినవని, ఈ రక్త నమూనాలను టి–హబ్ నమూనా రవాణా వ్యవస్థ ద్వారా టి–డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు పంపించబడినవని, అక్కడ కంప్లీట్ బ్లడ్ పిక్చర్, హెచ్.బి.ఎ.1.సి లిపిడ్ ప్రొఫైల్, లివర్ ఫంక్షన్ టెస్టులు, రెనల్ ఫంక్షన్ టెస్టులు, అవసరమైన ఇతర ప్రయోగశాల పరీక్షలు స్క్రీనింగ్ సమయంలో గుర్తించిన అనుమానాస్పద కేసులను తదుపరి పరీక్షలు, చికిత్స కోసం తగిన ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయబడినట్లు తెలిపారు. ఈ శిబిరాలు మెడికల్ ఆఫీసర్లు, పి హెచ్ సి సిబ్బంది, ఏఎన్ఎం లు, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

# చెన్నారావుపేటలో అంతులేని విషాదం

- **మృత్యువుతో పోరాడి విజేందర్ కన్నుమూత**
- **అతనో నిండు ప్రాణం.. ఆ ఇంటికి కొండంత అండ..**
- **కాని విధి ఆడిన వింత నాటకంలో ఆ నిండు ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది.**
- **కన్నీరు మున్నీరవుతున్న కుటుంబం.. తండ్రి ప్రేమకు దూరమైనా చిన్నారులు.**





**చెన్నారావు పేట, మార్చి 15 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రానికి చెందిన జెట్టబోయిన విజేందర్ (40) అకాల మరణం చెన్నారావుపేట గ్రామాన్ని కన్నీటి సాగరంలో ముంచెత్తింది. గత నెల 26న అకస్మాత్తుగా పక్షవాతం బారిన పడిన విజేందర్, సుమారు 20 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆదివారం మార్చి 15న ఓడిపోయారు.విజేందర్ మరణంతో ఆ ఇల్లు ఒక్కసారిగా చీకటయ్యింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన భార్య ఆక్రందనలు మిన్నంటాయి. ఏమీ తెలియని ఇద్దరు కూతుళ్లు.. నాన్న లే నాన్న ఎప్పుడు లేస్తాడు?" అని అమాయకంగా అడుగుతుంటే అక్కడికి వచ్చిన వారి గుండెలు బరువెక్కాయి. తండ్రి ప్రేమకు దూరమై ఆ పసిపిల్లలు బిక్కుబిక్కుమంటూ చూడటం ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.విజేందర్ ఇక లేరన్న వార్తను గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆదివారం విజేందర్ పార్థివ దేహాన్ని బైక్ ర్యాలీతో డీజే పాటలతో గ్రామానికి తీసుకువచ్చినప్పుడు ఊరంతా కన్నీరు పెట్టింది. యువకులు, గ్రామస్తులు పాల్గొని తమ ప్రియతమ మిత్రుడికి భార హృదయంతో వీడ్కోలు పలికారు.మంచి మనిషిని కాలం కాటేసింది అంటూ స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు.

# మైలారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**గణపురం ప్రజాజ్యోతి మర్చి 15** గణపురం మండలంలోని మైలారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై భవనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన నివాస సౌకర్యాలు, చిన్నారుల సంరక్షణ మరియు పోషణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అంగన్‌వాడీ భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో పి ఆర్ ఈఈ వెంకటేశ్వర లు, గ్రామ సర్పంచ్ భూక్య సమ్మయ్య మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య,స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 16న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..!

- **టీఎస్ యుటిఎఫ్ కేజిబివి యుఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెరబోయిన కుమారస్వామి యాదవ్**



**సంగెం,మార్చి15(ప్రజాజ్యోతి):** కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం మార్చి 16న వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శన లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ కేజిబివి యుఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెరబోయిన కుమారస్వామి యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుమారస్వామీ మాట్లాడుతూ..మినిమం బేసిక్ పే ఇవ్వాలనీ,ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డ్స్,అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పట్టణ గురుకులాల్లో పనిచేస్తున్న బోధన,బోధనేతర సిబ్బంది సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తాత్సార వైఖరికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టిఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అత్యంత శ్రమ దోపిడీకి గురవుతున్న ఉద్యోగులు ఎవరైనా ఉన్నారంటే అది కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు మాత్రమే అని, రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న వేతనాలు అరకొరాగానే ఉన్నాయని టీఎస్ యుటిఎఫ్ నేతృత్వంలో గతంలో చేసిన పోరాటాల సందర్భంగా కొన్ని సమస్యలు పరిష్కారమైన వేతనాల్లో కొద్దిపాటి పెరుగుదల సాధించుకున్న బేసిక్ పే,ఉద్యోగ భద్రత వంటి కీలక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని అన్నారు.ఇంకా గతంలో చేసిన పోరాటాల సందర్భంలో సర్వీస్ కండిషన్లకు సంబంధించి అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదని,రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇవ్వాలని సంవత్సరానికి 1000 వేతనం పెంచాలని మొదటి పిఆర్సి కమిషన్ చేసిన సిఫారసు అమలు చేయలేదని గత సంవత్సరం 29 రోజుల సమ్మె కాలపు జీతం ఇస్తామన్న హామీ కూడా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదనీ,ఉపముఖ్యమంత్రి పై విశ్వాసంతో సమ్మె విరమించిన ఉద్యోగులపై అధికారులు కక్షగట్టి మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇది సరైనది కాదని టీఎస్ యుటిఎఫ్ అభిప్రాయపడుతున్నదని ఒకవైపు ఇచ్చిన హామీలు నెరవేరక మరోవైపు అధికారుల వేధింపులతో, చాలీచాలని వేతనాలతో ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని.ప్రభుత్వం స్పందిం చి శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నదని సమస్యల పరిష్కారం కోసం మూడు దశల పోరాటానికి టీఎస్ యుటిఎఫ్ పిలుపు నిస్తున్నదని తెలిపారు

**పోరాట కార్యక్రమాలు..** –మార్చి 9 పాఠశాలల్లో ఎంఆర్సిల వద్ద నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన

–మార్చి 16 ( సోమవారం) జిల్లా కేంద్రంలో,డివిజన్ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు జిల్లా కలెక్టర్లకు మెమోరాండం సమర్పణ

–మార్చి 20(శుక్రవారం )చలో అసెంబ్లీ కేజీబీవీ,యుఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉపాధ్యాయ, ఉద్యోగులు నెడు మధ్యాహ్నం 3.30 డిఈఓ కార్యాలయం వరంగల్ జరిగే నిరసన ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు

# తుడుందెబ్బ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేస్తాం...

- **ఎస్టీ ల నుండి లంబాడీల తొలగింపు వరకు విశ్రమించేది లేదు**
- **తుడుందెబ్బ జాతీయ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ డా.మైపతి అరుణ్ కుమార్**






**ఏటూర్ నాగారం మార్చి 15 ప్రజాజ్యోతి** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా కమిటీ సమావేశం ఏటూరు నాగారం ఐటిడిఎ భవన్ లో కొప్పుల రవి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశం కి ముఖ్య అతిథులుగా ఏటూరు నాగారం ఐటిడిఎ సెమినార్ హాల్ లో జరుగుతున్న ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశం మరియు ఎన్నిక సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి అధ్యక్షతన జరుగుతుంది ముఖ్య అధిదులుగా హాజరు అయిన తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పొడేం బాబు రాస్త్ర కార్య దర్శి కోరగట్ల లక్ష్మణరావు రాష్ట్ర నేత పులిశ బాల కృష్ణ నేత కోర్నిబెల్లి గణేష్ హాజరు అయ్యారు. ఈ సమావేశం ను ఉద్దేశించి మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆదివాసి పోరాటం ఆగదు అని దానిలో బాగంగా నే రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి వరకు తుదిండెబ్బ నీ విస్తరింప చేయనున్నట్లు తెలిపారు ప్రధాన రాజకీయ పార్టీ లు ఏవీ కూడా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే విషయం లో ఆదివాసీల పక్షాన లేవు అని మన సమస్య ను మనమే పరిస్కరించుకునేల కొమరం భీం బిరస ముండా తరహాలో పోరాటాలకు సిద్ధం అవ్వాలని అన్నారు ఆదివాసి యువత విద్యార్థులు ఉద్యోగులు మహిళలలు అందరూ ఉద్యమం లో బాగా స్వామ్యం అవ్వాలని అన్నారు. విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో ఆదివాసీలు తీవ్రంగా నష్ట పోతున్నారని ఏ దిక్కు లేక ఆదివాసీలు సీట్లు రాక ఉద్యోగాలు రాక గోస పడుతున్నారని అన్నారు అందుకే హక్కుల పోరాటం లో భాగం అవ్వాలని అన్నారు అనంతరం ఏక గ్రీవంగా జిల్లా కమిటీ నీ ఎన్నిక చేశారు. అధ్యక్షుడు గా నల్లబోయిన లక్ష్మణరావు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా గవిడి నాగబాబు. ప్రధాన కార్యదర్శి పాయం కోటేశ్వరరావు. ఉపాధ్యక్షులు కొప్పుల జగన్ .బద్దం సుధాకర్ ఈసం సాగర్. కార్యదర్శులు మెట్రో చంద్రశేఖర్ పుణ్యం చందు బొచ్చు ప్రకాష్ బాడీ నారాయణ జి జాజి మోహన్ రావు. ప్రచార కార్యదర్శిలు గుడ్ల పాపారావు సోయం ఈశ్వర్. కోశాధికారి యాలం మురళి వంక నరేష్. అధికార ప్రతినిధి మొగిలి. కమిటీ సభ్యుల్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు


# ఆరోగ్యకర జీవితమే లక్ష్యంగా వైద్య శిబిరానికి శ్రీకారం

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (ప్రజా జ్యోతి):** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం.. పట్టణ కేంద్రంలో గల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు, కార్యాలయ ఉద్యోగులకు జిల్లా ఆరోగ్య శాఖ వారి సమన్వయంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ వైద్య పరీక్షలు చేసి, తీవ్ర స్థాయిలో చికిత్స అవసరం ఉన్న వారిని జిల్లా ఆసుపత్రికి సిఫారసు చేయాలన్నారు. అలాగే అవసరం అయిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, మందులు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం మున్సిపల్ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. తదనంతరం జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో పంచాయతి సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, శిబిరాన్ని నిర్వహిస్తున్న తీరు, అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో గల వార్డు సభ్యులకు, మల్టీ పర్పస్ వర్కర్లకు అన్ని రకాల పరీక్షలను నిర్వహించి, వచ్చే వైద్య నివేదికలకు అనుగుణంగా చికిత్సను అందించాలని సూచించారు. అలాగే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది అందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని, తగిన పరీక్షలు, చికిత్సలను ఉచితంగా పొందాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు వారి విధి నిర్వహణలో భాగంగా తరచుగా పలు రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వీరి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డి. మహేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డా. అశోక్ కుమార్, 10వ వార్డు కౌన్సిలర్ నీరటి రజిని, డిప్యూటి డీఎంహెచ్ఓ, ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్, జవాన్లు, గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# వివాహ వేడుకలో పాల్గొన్న బస్వారాజు పల్లి సర్పంచ్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14** గణపురం మండలం బస్వారాజుపల్లి గ్రామానికి చెందిన సైండ్ల రవి సుజాత దంపతుల కుమార్తె శ్రావ్య(కావ్య)– కార్తీక్ దంపతులను బస్వారాజుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్ ఆదివారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ మాజీ సర్పంచ్ గండు శ్రీలత రమేష్ మాజీ ఎంపిటిసి జంగిలి భవిత సుధాకర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్ల మల్లయ్య 108 జిల్లా అధ్యక్షులు సింగం రాజేందర్ సైండ్ల తిరుపతి సింగం సంపత్ గాజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు అందించిన శ్రీ రామదాసు భక్త మండలి





**గణపురం ప్రజాజ్యోతి మర్చి 15** ఆదివారం పాప విమోచన ఏకాదశి పర్వదినాన భద్రాచల సీతా రామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ రామదాసు భక్త మండలి చెల్పూర్ వారు అత్యంత భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించి గోటితో ఒలిపించిన రెండు క్వింటాల 10 కేజీల తలంబ్రాలను శ్రీ రాముల వారి కళ్యాణం లో వినియోగించుటకు వేద బ్రాహ్మణులచే పూజలు జరిపించి ఆలయ ఈవో కి అందించడం జరిగింది అలాగే భద్రాచలంలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణకు భక్తుల నుండి సేకరించిన సుమారు 14 క్వింటాళ్ల బియ్యాన్ని తానీషా భవనంలో అందించడం జరిగింది ఈవో మాట్లాడుతూ రామదాసు భక్తి మండలి వారు ఈ కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో చేస్తున్నారని ఆనాడు ఆ రామదాసు చూపిన బాటలో నడుస్తూ రామదాసు భక్తి మండలి వారు హిందూ సంప్రదాయాన్ని కాపాడుతున్నారని కొనియాడారు కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అధికారులు రామదాసు భక్త మండలి కోటి కోటి తలంబ్రాలు దీక్ష సభ్యులు సుమారు 400 మంది మహిళ భక్తులు పాల్గొన్నారు

# వాగ్దేవిలో అలరించిన "టెక్నో క్రాఫ్ట్ – 2కే26"








**వరంగల్ సిటీ, మార్చి 15(ప్రజా జ్యోతి):** నగరంలోని బొల్లికుంటలో గల వాగ్దేవి ఇంజనీరింగ్ క్యాంపస్‌లో "టెక్నో క్రాఫ్ట్ – 2కే26" పేరిట కల్చరల్ ఫెస్ట్‌ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు అతిథులు దీపప్రజ్వలన చేసి ఫెస్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వాణి దేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం ద్వారా తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. సాంకేతిక విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. యువ విద్యావేత్త విశ్వంభర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కళాశాలలు ఈ తరహా ఫెస్టివల్స్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో నిర్వహించనున్న ఇంజనీరింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ రంగంలో జరుగుతున్న తాజా పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానంపై చర్చలు జరగనున్న ఈ కాన్ఫరెన్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు మరియు ఇతర వినోదాత్మక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వేదికపై విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్, అధ్యాపకులు శశిధర్, కన్వీనర్ రమేష్ తో పాటు ఇతర అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

# పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం మన బాధ్యత



**కొడకండ్ల , మార్చి 15 ( ప్రజాజ్యోతి ):** గ్రామంలో పారిశుద్ధ్యం పచ్చదనం కోసం నిరంతరం పనిచేసే గ్రామపంచాయతీ సిబ్బందిని గౌరవించడం మన బాధ్యతని రామవరం ఉప సర్పంచ్ కర్నే కంటి శ్రీనివాస్ అన్నారు స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరువేదనాలతో పనిచేస్తూ మనందరి ఆరోగ్యం కోసం పరిసర ప్రాంతాలను శుభ్రపరుస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి సాంబయ్య వార్డు సభ్యులు సురేష్ మందుల సంధ్య యాకన్న మచ్చ భూపాల్ కర్దూరి శివారెడ్డి నక్క అనూష అశోక్ ఎడెల్లి ఆశయ్య ఎడెల్లి అజయ్ ఎడెల్లి ఉమా సత్యస్వామి,ఎడెల్లి రేణుకా, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, ఏఎన్ఎం జ్యోతి,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి గ్రామపంచాయతీ సిబ్బందిని ఘన సన్మానము

- సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి మార్చి 15 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీలో ఆదివారం రాయపర్తి గ్రామపంచాయతీ పరిధిలో 14 వార్డులలో విశేష సేవలను అందిస్తూ ప్రజల మన్ననలను పొందిన గ్రామపంచాయతీ సిబ్బందికి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సర్పంచ్ సహేంద్ర బిక్షపతి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామపంచాయతీ సిబ్బంది ముఖ్యమని ఆమె కొనియాడారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మచ్చ రమేష్, కారోబార్ రామచంద్రయ్య, మచ్చ సంపత్, సమ్మయ్య, రాజు, వెంకన్న, పద్మ యాకమ్మ హరిత వినోద సరిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠమ మహేశ్వర యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**చెన్నారావుపేట మార్చి 15 (ప్రజా జ్యోతి)** పాత మగ్దుంపురం గ్రామంలో శ్రీ కంఠమ మహేశ్వర యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అసోసియేషన్ సభ్యులు ఉత్సాహం గా పాల్గొని కింది వారిని వివిధ పదవులకు ఎంపిక చేశారు. అధ్యక్షులుగా దిలీ ప్ బండారి,ఉపాధ్యక్షులుగా మంచిక ఓంప్రకాష్,ప్రధాన కార్యదర్శిగా ననుమా స అజయ్, కోశాధికారిగా ననుమాస రాజేంద్రప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా దొనికల హరీష్,సెక్రటరీగా ననుమాస పవన్ కల్యాణ్,ప్రచార కార్యదర్శిగా మంచిక సాయికుమార్, జాయింట్ సెక్రటరీలుగా మంచిక మణిదీప్, నాగపురి రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంచిక కర్ణాకర్, ననుమాస వినీత్, దొనికెల భార్గవ్,అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా ననుమాస వీరభాస్కర్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా ననుమాస నర్సయ్య, బండారి సత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు కమిటీ మెంబర్లుగా పలువురు సభ్యులు బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, సభ్యులు, యువత పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

- **జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**
- **54 వ డివిజన్‌లో రూ.96,056 లవ్పన్నుల వసూలు**



**వరంగల్ సిటీ, మార్చి 15(ప్రజాజ్యోతి):**పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ /జీ డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర ప్రజలను కోరారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నుల సేకరణ కార్యక్రమాన్ని అధికారులు కొనసాగిస్తున్నారని, ఇందులో భాగంగా ఆదివారం నగరంలోని 54 వ డివిజన్‌లో ప్రత్యేక పన్నుల సేకరణ డ్రైవ్ లో భాగంగా రూ.96,056 పన్ను మొత్తాన్ని అధికారులు సిబ్బంది వసూలు చేశారని, ఈ ఆర్థిక సం.లోగా సూచించిన లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందని గడువు ముగింపు లోగా ఆస్తి, నల్లా పన్నులు చెల్లించి సహకరించాలని కలెక్టర్ / కమిషనర్ కోరారు. ఇట్టి పన్నుల సేకరణ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ / సి హెచ్ ఓ రమేష్, డి ఈ సతీష్, రెవెన్యూ ఆఫీసర్ సంతోష్, ఆర్ ఐ నరేష్ వార్డ్ ఆఫీసర్ జెస్సీ, బిల్ కలెక్టర్లు శ్రీనివాస్, రాయ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ బట్టలు పంపిణి

- **ఇంచార్జీ మండలపార్టీ అద్య క్షుడు ఇర్సవడ్ల వెంకన్న**



**ఏటూరునాగారం మార్చి 15 ప్రజా జ్యోతి** పవిత్ర రంజాన్ మాసం పండుగ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం సహకారంతో,రంజాన్ తోఫా పంపిణీ చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షుడు పైడాకులఅశోక్ సూచనలతొ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల ఇంచార్జీ ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.జామ మసీద్ వద్ద ముస్లిం సోదర,సోదరిమణులకు సంప్రదాయ పరమైన కుర్తా పైజమా, చీర డ్రెస్ మెటీరియల్ పంపిణి.ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ ఖాన్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు,మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు వలియాబీ, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,ముస్లిం మసీదు అధ్యక్షులు అజ్జు భాయ్,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్ రియాజ్, సిరాజ్, గౌస్,సలీమ్ ముజమీల్, రజాక్, అన్వర్, వజీద్, ఖలీల్, పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా అంకుశపూర్ గ్రామపంచాయతీ

- **7 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న 90 కేఎల్ వాటర్ ట్యాంక్ పునరుద్ధరణ**
- **పారిశుద్ధ కార్మికులకు సన్మానం – క్యాష్ రివార్డ్**
- **ప్రమాద భీమా, ప్రొటెక్షన్ కిట్స్ పంపిణీ**
- **గ్రామంతటా కొత్త వీధి దీపాల ఏర్పాటు**
- **అభివృద్ధిలో ముందంజలో అంకుశపూర్ గ్రామపంచాయతీ – సర్పంచ్ బైకని రమ బాలరాజ్ సేవలు**










**తరిగొప్పుల మర్చి 15 ప్రజాజ్యోతి :** అంకుశపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధతకు ప్రాధాన్యం ఇస్తూ సర్పంచ్ బైకాని రమ బాలరాజ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు కష్టపడి పనిచేస్తున్న పారిశుద్ద కార్మికులను సన్మానించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంచి పనితీరు కనబరిచిన పారిశుద్ద కార్మికురాలు రవిదునూరి శశికల కు ప్రత్యేకంగా క్యాష్ రివార్డ్ అందజేశారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఐదుగురి సిబ్బందికి భద్రత దృష్ట్యా ప్రమాద భీమా పాలసీ చేయించడం జరిగింది అంతేకాకుండా పారిశుద్ధ కార్మికుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకొని గ్లౌజులు, మాస్కులు వంటి ప్రొటెక్షన్ కిట్స్ కూడా అందజేశారు.గ్రామ అభివృద్ధి పనుల్లో భాగంగా బంజరుపల్లి 9వ వార్డ్‌లో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో ఉన్న పైప్ లైన్ లీకేజీలను కూడా గుర్తించి సరిచేశారు. అలాగే అంకుశపూర్ 8వ వార్డ్‌లో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేసి, గత 7 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న 90 కేఎల్ సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఇక గ్రామంలో సుమారు 2 కిలోమీటర్ల మేర పాత పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో దాని స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.సర్పంచ్ బైకాని రమ బాలరాజ్ మాట్లాడుతూ, “అంకుశపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం మా లక్ష్యం. గ్రామంలో పరిశుభ్రత, మౌలిక వసతులు మరియు ప్రజల సంక్షేమం కోసం గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తోంది. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల సేవలు ఎంతో కీలకమైనవి. వారి కష్టాన్ని గుర్తించి సన్మానం చేయడం తో పాటు క్యాష్ రివార్డ్, ప్రమాద భీమా, ప్రొటెక్షన్ కిట్స్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నాం.

అలాగే గ్రామ యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు వంటి వాటికి దూరంగా ఉండి క్రీడలు, విద్య మరియు మంచి మార్గంలో ముందుకు సాగాలని తెలిపారు. క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా బలంగా తయారు చేస్తాయని, యువత క్రీడల్లో ముందుకు వచ్చి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. యువత సన్మార్గంలో ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, యువత భవిష్యత్తు మంచిగా ఉండేందుకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు.అదేవిధంగా బైకాని లచ్చయ్య కొమురమ్మ పేరుమీద ట్రస్ట్ ఏర్పాటు చేసి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో అపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ నిత్యవసర సరుకులు తనకు తోచిన సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ సేవా కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజల నుంచి పలువురు ప్రశంసలు పొందుతున్నారు.

## అక్కల్ చెడలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- **ఎమ్మెల్యే దొంతి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు**
- **సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి**



**చెన్నారావుపేట మార్చి 15 (ప్రజా జ్యోతి)** మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో హారియా నాయక్ తండాలో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జిలు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామానికి నిధులు మంజూరయ్యాయని, రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి వాడలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, వార్డు సభ్యురాలు ఇస్లావత్ స్వరూప, గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక రామక్క, నాయకులు బాధవత్ పెద్ద వీరు, చందర్, తేజవత్ శివ, బాధవత్ బాలు, భూక్య రాజేందర్, భద్రు, రవి, సేవియా, చంద్రు, ఛత్రు, గణేష్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్లగడ్డ ఎస్సీ హాస్టల్ వద్ద భారీ కొండా చిలువ పట్టివేత



**ఏటూర్ నాగారం మార్చీ 15 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలోని తాళ్లగడ్డ ఎస్సీ బాలికల హాస్టల్ సమీపంలో కనిపించిన భారీ కొండా చిలువను ఆదివారం సాయంత్రం అటవీశాఖ సిబ్బంది పట్టుకున్నారు. హాస్టల్ వద్ద కొండా చిలువ కనిపించడంతో విద్యార్థులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న ఏటూరునాగారం అటవీశాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని స్నేక్ క్యాచర్ హరీష్ సహాయంతో జాగ్రత్తగా కొండా చిలువను పట్టుకున్నారు.అనంతరం అటవీశాఖ బీట్ అధికారి దయానంద్ మరియు సిబ్బంది పట్టుకున్న కొండా చిలువను సమీప అడవిలో సురక్షితంగా విడిచిపెట్టారు. అటవీ జంతువులు గ్రామాల్లో కనిపించినప్పుడు వెంటనే అటవీశాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలకు సూచించారు.అటవీశాఖ సిబ్బంది సమయానికి స్పందించి కొండా చిలువను పట్టుకోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.